Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143




Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 127 | Saturday 19.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 127 | శనివారం 19. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

### మన ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధృవీకరణ...

# అవసరంలేదు

ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ: పవన్ కల్యాణ్

భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు

స్వాగతించిన పవన్ కల్యాణ్ -భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని వెల్లడి

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : భారతదేశపు అమూల్యమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గౌరవం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రశంసలు తెలిపారు. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రాని చోటు దక్కడాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతి గొప్పదనాన్ని, సనాతన ధర్మం ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని, దేశ సంస్కృతే దాని అసలు సిసలు ఆత్మ వంటిదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శ్రీమద్ భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనల నుంచి భరతముని నాట్యశాస్త్రం వరకు మన నాగరికత ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధ్రువీకరణ అవసరం లేనప్పటికీ, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థల గుర్తింపు మన సమిష్టి విశ్వాసాన్ని, నమ్మకాలను మరింత మిగతా 2 లో



### ఇది ప్రతి భారతీయుడు...

## గర్వించదగిన క్షణం

భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు..

భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో చోటు

ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రత్యేక పోస్టు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : భారతీయులు ఎంతో పవిత్రంగా భావించే భగవద్గీతకు యునెస్కో గుర్తింపు దక్కింది. భగవద్గీతతో పాటు భరతముని రాసిన నాట్య శాస్త్రానికి కూడా ఈ గుర్తింపు దక్కడం విశేష ం. భారతదేశ సాంస్కృతిక, తాత్విక వారసత్వానికి చారిత్రాత్మక గుర్తింపుగా వీటికి యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో చోటు దక్కింది. భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు దక్కడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా ప్రధాని హర్షం మిగతా 2 లో

### బీజేపీపై బురద చల్లడం...

## సరికాదు : పురంధేశ్వరి

సోనియా, రాహుల్ ఇదే కేసులో బెయిల్‌పై ఉన్నారు..



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : నేషనల్ హెరాల్డ్ కేసు లో సోనియా, రాహుల్ గాంధీ ల పేర్లు చేర్చడం బీజేపీ విద్వేషం అని దుష్ప్రచారం చేయడంపై రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు, ఎంపీ పురంధేశ్వరి మండిపడ్డారు. సోనియా, రాహుల్ ఇదే కేసులో బెయిల్ పై ఉన్నారని పేర్కొన్నారు. శుక్రవారం వక్ఫ్ సంస్కరణల ప్రజా అవగాహన అభియాన్‌ను దగ్గుబాటి పురంధేశ్వరి ప్రారంభించారు. సవరణలు చేసి కొత్త చట్టాన్ని తీసుకురావడానికే అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మీడియాతో మాట్లాడారు. బీజేపీ కేంద్రంలో అధికారంలో లేనప్పుడు నమోదు అయిన కేసుపై బీజేపీపై బురద చల్లడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌లో 5 వేల మంది స్వాతంత్ర్య సమరయోధులు పెట్టుబడి పెట్టారని, 1057 మంది స్వాతంత్ర్య సమరయోధులు మాత్రమే అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌లో మిగిలారని పురందేశ్వరి పేర్కొన్నారు. వడ్డీ లేని రూ. 90 కోట్ల రుణాన్ని అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌కు కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. యంగ్ ఇండియా అనే కంపెనీని రూ. 5 లక్షల పెట్టుబడితో పెట్టారని.. ఇందులో 76 శాతం వాటా సోనియా, రాహుల్‌దేనని మిగతా 2 లో

### కూటమి ప్రభుత్వంపై...

## దుష్ప్రచారం..

### : రఘురామ ఫైర్



గుంటూరు జిల్లా, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : కూటమి ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తున్నామని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు అన్నారు. ఇవాళ(శుక్రవారం) రతన టాటా విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘురామ పాల్గొని మాట్లాడారు. రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదు గొప్ప మానవతావాదని అభివర్ణించారు. విద్య, వైద్య రంగాల్లో ఆయన చేసిన సేవలు నిరుపమానమని ప్రశంసించారు. రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని అందరి కోరిక అని రఘురామకృష్ణరాజు చెప్పారు. ఈ విషయంపై తాను నాలుగేళ్ల క్రితమే ప్రధానికి లేఖ రాశానని రఘురామకృష్ణరాజు మిగతా 2 లో

### చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ...

# సాధ్యం అవుతుంది

'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్ ను వెల్లడించిన సీఎం చంద్రబాబు

ప్రతి నెల 3వ శనివారం ఏపీలో స్వచ్ఛ ఆంధ్ర – ఒక్కో నెల ఒక్కో థీమ్

ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ప్రతి నెల 3వ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందుకోసం వివిధ థీమ్ లను అనుసరిస్తున్నారు. ఏప్రిల్ నెల థీమ్ ను తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో మిగతా 2 లో



### తొడలు కొట్టి .. ప్రస్తుతం భయంతో పిరికిపందలా...

# పారిపోయాడు

**చాలా రోజులైపోయింది చూసి.. నిద్ర పట్టడం లేదు : మాజీ మంత్రి కాకాణి**

నెల్లూరు, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : పోలీసులు అరెస్ట్ చేస్తారనే భయంతో అదృశ్యమైన వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆచూకీ తెలిపిన వారికి భారీ బహుమతి ఇస్తామని టీడీపీ సీనియర్ నేత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రకటించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆచూకీ చెబితే.. కరోనా ప్యాలెస్ బహుమతిగా ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం వెంకటాచలం మండలం రామదాసు కండ్రిగలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. గతంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి.. తాను పెద్ద పుడింగినంటూ తొడలు కొట్టి .. ప్రస్తుతం భయంతో పిరికిపందలా పారిపోయాడని వ్యంగ్యంగా అన్నారు.

**కరోనా ప్యాలెస్ గిఫ్ట్.. :**

మొన్నటి దాకా కేసులకు అదరను, బెదరనని తొడగొట్టాడు.. ఇప్పుడేమో అడ్రస్ లేకుండా పోయాడని విమర్శించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆచూకీ చెప్పిన వారికి కరోనా ప్యాలెస్ గిఫ్ట్‌గా ఇచ్చేద్దామనుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ మిగతా 2 లో





### ఎంపీ పదవి కావాలని నేను ఎప్పుడూ..

# అడగలేదు

సిట్ విచారణ అనంతరం విజయసాయి రెడ్డి ప్రెస్ మీట్... కీలక విషయాలు వెల్లడి!

విజయసాయిని 3 గంటల పాటు విచారించిన సిట్ - తనను నాలుగు ప్రశ్నలు అడిగారన్న విజయసాయి

లిక్కర్ స్కామ్ లో బిగ్ బాస్ ఎవరనేది రాజ్ కసిరెడ్డినే అడగాలన్న విజయసాయి

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి సిట్ విచారణ ముగిసింది. దాదాపు 3 గంటల పాటు ఆయనను సిట్ అధికారులు విచారించారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనను సిట్ అధికారులు నాలుగు విషయాల గురించి అడిగారని తెలిపారు. తాను ఇచ్చిన సమాధానాలతో వారు తృప్తి చెందారనే అనుకుంటున్నానని చెప్పారు. గతంలో జరిగిన రెండు సమావేశాల గురించి అడిగారని... ఆ రెండు సమావేశాలు ఎక్కడ జరిగాయి, ఏం చర్చించారు, ఎవరెవరు పాల్గొన్నారని మిగతా 2 లో

### వైసీపీ నేతలు ఇంటి దగ్గర పడుకుని...

# డ్రామాలు ఆడుతున్నారు

టీటీడీ గోశాలలో వయసు రీత్యా, అనారోగ్యంతో 44 ఆవులు చనిపోయాయన్న సత్యకుమార్

దాల్మియా సిమెంట్స్ నుంచి జగన్ కు హవాలా మార్గంలో రూ. 720 కోట్లు వచ్చాయన్న మంత్రి

లిక్కర్ స్కామ్ లో అందరి పేర్లు బయటకు వస్తాయని వ్యాఖ్య



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : వైసీపీ నేతలపై బీజేపీ నేత, ఏపీ మంత్రి సత్యకుమార్ మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. టీటీడీ గోశాల వంటి సున్నితమైన అంశాన్ని కూడా వైసీపీ నేతలు రాజకీయాల్లోకి లాగారంటూ ఆయన మండిపడ్డారు. గత మూడు నెలల కాలంలో 44 ఆవులు చనిపోయాయనేది నిజమేనని... వయసు రీత్యా, అనారోగ్య కారణాలతో అవి మృతి చెందాయని చెప్పారు. వేల ఆవులు ఉన్న చోట మిగతా 2 లో

చిత్తూరు ఎక్స్‌ప్రెస్

శనివారం 19. 04. 2025

# సంపాదకీయం

## ఒక్కక్కరుగా భారత్ కు బడా చీటర్స్

బ్యాంకులను మోసం చేసి దేశం నుంచి పరారైన కేసులో వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ బెల్జియంలో అరెస్టయ్యారు. సీబీఐ వినతి మేరకు అతడిని అరెస్ట్ చేశారు బెల్జియం పోలీసులు. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను ముంచిన స్కామ్ 2018లో వెలుగులోకి రాగానే.. మెహుల్ చోక్సీ, నీరవ్‌మోదీలు దేశం విడిచి పారిపోయారు. ఆంటిగ్వా-బార్బుడాకు చోక్సీ పారిపోగా.. నీరవ్ మోదీ బ్రిటన్ జైలులో ఉన్నాడు.కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ విజ్ఞప్తి మేరకు వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని బెల్జియంలో అరెస్టు చేశారు. ఆలిండియా రేడియో ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేసింది.వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ, ఆయన బంధువు నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకుని ఎగ్గొట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.ఈ జాబితాలో మరికొందరు వ్యాపారవేత్తల పేర్లు కూడా ఉన్నాయి. వారు వివిధ కేసుల్లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారిని తిరిగి భారత్ రప్పించడం కోసం దర్యాప్తు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి..2018 ప్రారంభంలో, పంజాబ్ నేషనల్ బ్యాంకులో వేల కోట్ల రూపాయల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత మెహుల్ చోక్సీ, నీరవ్ మోదీ సహా అనేక మందిపై బ్యాంకు ఫిర్యాదు చేసింది. నిందితుల బ్యాంకు అధికారులతో కుమ్మక్కై, కుట్రపన్ని బ్యాంకుకు నష్టం కలిగించారని బ్యాంకు ఆరోపించింది.బ్యాంకు అంతర్గత విచారణ పూర్తయిన తర్వాత, 2018 ఫిబ్రవరిలో ఈ మోసం గురించి పంజాబ్ నేషనల్ బ్యాంక్ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు సమాచారం అందించింది.మెహుల్ చోక్సీ ఒకప్పుడు భారత వజ్రాల వ్యాపారానికి పోస్టర్ బాయ్.పంజాబ్ నేషనల్ బ్యాంకులో జరిగిన వేల కోట్ల రూపాయల స్కామ్‌లో నీరవ్ మోదీ కూడా నిందితుడిగా ఉన్నారు. 2018 జనవరిలో నీరవ్ భారత్ నుంచి పరారయ్యారు.లండన్‌లోని హోబర్న్‌లో ఉన్న మెట్రో బ్యాంక్ బ్రాంచ్‌లో అకౌంట్ ఓపెన్ చేసేందుకు వెళ్లినప్పుడు, 2019 మార్చి 19న నీరవ్ మోదీ అరెస్టయ్యారు. నీరవ్ మోదీ అప్పగింత కేసు లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్ కోర్టులో 2020 మే నుంచి నడుస్తోంది.నీరవ్ మోదీ కుటుంబం తరాలుగా వజ్రాల వ్యాపారంలో ఉంది. భారత్‌లో రిటైల్ జ్యువెల్లరీ కంపెనీ అయిన గీతాంజలి గ్రూప్ అధిపతి మెహుల్ చోక్సీతో నీరవ్ మోదీ దాదాపు 10 ఏళ్లు కలిసి పనిచేశారు.ఆ తర్వాత, భారత్‌లో ఫైర్‌స్టార్ డైమండ్ అనే కంపెనీని స్థాపించారు.కింగ్‌ఫిషర్ కంపెనీ యజమాని విజయ్ మాల్యా భారతీయ బ్యాంకులకు 9 వేల కోట్ల రూపాయలకు పైగా అప్పు ఉన్నట్లు భారత ప్రభుత్వం చెబుతోంది.కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కంపెనీ కోసం బ్యాంకుల నుంచి వేల కోట్ల రూపాయలు రుణాలుగా తీసుకుని, వాటిని తిరిగి చెల్లించకుండా విదేశాలకు వెళ్లిపోయినట్లు మాల్యాపై ఆరోపణలు ఉన్నాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూతపడింది.విజయ్ మాల్యా 2016 మార్చిలో బ్రిటన్‌కు వెళ్లారు. అప్పటి నుంచి ఆయన లండన్‌లోనే నివసిస్తున్నారు. మాల్యాను భారత్‌కు తిరిగి తీసుకొచ్చేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలు బ్రిటన్ కోర్టులో న్యాయపోరాటం చేస్తున్నాయి.నిజానికి, భారత్ - బ్రిటన్ 1992లో అప్పగింత ఒప్పందంపై సంతకాలు చేశాయి. కానీ, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కరిని మాత్రమే అలా రప్పించారు.ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మాజీ చీఫ్ లలిత్ మోదీ 2010 నుంచి బ్రిటన్‌లో నివాసముంటున్నారు. ఐపీఎల్ చీఫ్‌గా ఉన్న సమయంలో, ఐపీఎల్ వేలంలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారని లలిత్ మోదీపై ఆరోపణలు ఉన్నాయి.అయితే, ఈ ఆరోపణలను ఆయన ఖండిస్తూ వస్తున్నారు. మరోవైపు, ఆయన్ను తిరిగి రప్పించడానికి భారత్ ఎన్నో విఫల యత్నాలు చేసింది.2008లో, ఐపీఎల్ ఏర్పాటులో లలిత్ మోదీ కీలకపాత్ర పోషించారు. అది ఇప్పుడు వేల కోట్ల రూపాయల ఇండస్ట్రీగా మారింది. 2010లో, రెండు జట్ల ఫ్రాంచైజీల వేలంలో అవకతవకలకు పాల్పడ్డారనేది లలిత్ మోదీపై ఉన్న ప్రధాన ఆరోపణ. అనుమతులు లేకుండా ప్రసార, ఇంటర్నెట్ హక్కులను విక్రయించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.లలిత్ మోదీ క్రికెట్ వ్యవహారాల్లో పాల్గొనకుండా 2013లో, భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ) శాశ్వత నిషేధం విధించింది.బ్యాంకులను రూ.5,700 కోట్లకు మోసం చేయడం, మనీలాండరింగ్ వంటి కేసుల్లో ప్రధాని నిందితుడిగా ఉన్నారు గుజరాత్‌కు చెందిన బడా వ్యాపారవేత్త నితిన్ సందేసరా. స్టెర్లింగ్ బయోటెక్ కంపెనీ యజమాని అయిన నితిన్ జె.సందేసరాను పరారీలో ఉన్న ఆర్థిక నేరస్తుడిగా ప్రకటించారు. ఈయనతో పాటు హితేశ్ నరేంద్రభాయ్ పటేల్, దీప్తి సందేసరా, చేతన్ సందేసరా కూడా ఈ కేసులో నిందితులుగా ఉన్నారు.2017లో, కేంద్ర దర్యాప్తు సంస్థలు దర్యాప్తు ప్రారంభించడానికి కొద్దిరోజుల ముందు ఈ కుటుంబం భారత్ నుంచి పారిపోయింది. దుబయ్ మీదుగా నైజీరియాకు వెళ్లిపోయింది. సందేసరా కుటుంబం నైజీరియా, అల్బేనియా దేశాల పౌరసత్వం పొందింది.

# తొడలు కొట్టి .. ప్రస్తుతం భయంతో పిరికిపందలా...

ఆఫర్ వైసీపీ వాళ్లకు సైతం వర్తిస్తుందన్నారు. ఎవరైనా ముందుకు వచ్చి చెప్పండంటూ ఆ పార్టీ వాళ్లకు ఈ ఆఫర్ చేశారు.

**పెద్ద పుడింగినని పెట్రేగిపోయాడు.. :**

నెల్లూరులో పెద్ద పుడింగినని పెట్రేగిపోయాడని.. పోలీసుల దుస్తులూడదీస్తానని మాట్లాడాడన్నారు. కానీ ఇప్పుడు భయంతో వణికిపోతూ పిరికిపందలా పారిపోయాడని గుర్తు చేశారు. అంత భయపడే పిరికి పంద తొడలు కొట్టడమెందుకో అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. 2016లో నకిలీ పత్రాలు తయారు చేసి రాత్రికి రాత్రే లుంగీ మీదే ఉడాయించాడంటూ ఎద్దేవా చేశారు. రెండు నెలలు కనిపించ లేదని గుర్తు చేశారు. చివరకు సుప్రీంకోర్టులో కండీషన్ బెయిల్ పొంది.. రెండు నెలలపాటు ప్రతి రోజూ కానిస్టేబుల్ వద్ద కాకాణి గోవర్ధన్ రెడ్డి సంతకం పెట్టి వచ్చాడన్నారు. సిగ్గు,శరం లేకుండా వైసీపీ అధికారంలోకి రాగానే మళ్లీ అరాచకాలు, అక్రమాలు, దోపిడీలతో చెలరేగిపోయాడంటూ కాకాణి వ్యవహార శైలిపై ఆయన మండిపడ్డారు. అవి కాకుండా మళ్లీ తమపై అక్రమ కేసులు బనాయించాడు... కాకాణి వాడిన భాష అత్యంత దారుణమన్నారు.

**కిరణ్‌ను.. :**

అయితే ఇటీవల కిరణ్ అనే వ్యక్తి.. జగన్ రెడ్డి కుటుంబ సభ్యులను అసభ్యంగా మాట్లాడితే తమ ప్రభుత్వం ఉపేక్షించ లేదని గుర్తు చేశారు. అతడిని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులు పెట్టి జైల్లో సైతం పెట్టించామని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు.

**అలా అయితే.. జగన్‌కు నాలుగు సీట్లు పెరిగేవి.. :**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ రెడ్డికి కొంచెమైనా మానవత్వం ఉండి ఉంటే వల్లభనేని వంశీ, కాకాణి గోవర్ధన్ రెడ్డి లాంటి వాళ్లు నోటికొచ్చినట్టు మాట్లాడినప్పుడే ఆ పని చేయాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. కుటుంబ సభ్యులను, తల్లిదండ్రులను దూషించే వారిపై అప్పట్లోనే చర్యలు తీసుకుని ఉంటే జగన్ రెడ్డికి మరో నాలుగు ఎమ్మెల్యే సీట్లయినా పెరిగి ఉండేవని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

**వెకిలి నవ్వులు నవ్వాడు.. :**

అధికారంలో ఉన్నప్పుడు పనికి మాలిన గుణాలు ఉండే వారందరినీ వెనకేసుకొచ్చి వెకిలి నవ్వులు నవ్వాడు..ఇప్పుడు జైల్లో ఉండే వారిని పరామర్శిస్తూ వాళ్లు అందంగా ఉన్నారని.. వాళ్లకి బాడీలు భలే ఉన్నాయని.. పోలీసుల దుస్తులు ఊడదీస్తానని మాట్లాడుతున్నాడంటూ వైఎస్ జగన్ వ్యాఖ్యలను ఎద్దేవా చేశారు. ఒక సీఎం స్థానంలో పని చేసిన వ్యక్తిలా కాకుండా జగన్ రెడ్డి ఇంత దిగజారిపోతాడని తాము మాత్రం అనుకోలేదన్నారు. అలాగే మంత్రులుగా పని చేసిన వారు ఇలా పిరికిపందల్లా పారిపోతారని కూడా మేం ఊహించ లేదని చెప్పారు.

**చూసి చాలా రోజులైపోయింది..:**

ఇంతకీ కాకాణి ఏ కలుగులో దాక్కున్నాడో.. ఆయనను చూసి చాలా రోజులైపోయిందంటూ ఆయన వ్యంగ్యగా అన్నారు. నిత్యం తనను తిడుతూ గడిపే వాడు...ఉదయం లేచినప్పటి నుంచి దడదడమంటూ నోటికొచ్చినట్టు తిట్టేవాడు.. అలాంటి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇన్ని రోజులు తనను తిట్టకుండా ఆయనకు రోజు ఎలా గడుస్తుందో అంటూ వ్యంగ్యంగా అన్నారు. కాకాణి తిట్టక పోయే సరికి తనకు నిద్రపట్టడం లేదని టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

# ఎంపీ పదవి కావాలని నేను ఎప్పుడూ..

అడిగారని విజయసాయి తెలిపారు. తొలి సమావేశం హైదరాబాద్ లో, రెండో సమావేశం విజయవాడలో జరిగిందని... సమావేశాల్లో లిక్కర్ పాలసీపై చర్చించామని చెప్పానని వెల్లడించారు. ఈ సమావేశాల్లో వాసుదేవరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, సత్య ప్రసాద్, సజ్జల శ్రీధర్ పాల్గొన్నారని చెప్పానని తెలిపారు. కిక్ బ్యాక్స్ గురించి అడిగితే తెలియదని చెప్పానని అన్నారు. ఏ కంపెనీలనైనా సిఫారసు చేశారా? అని అడిగారని... రెండు కంపెనీలకు సిఫారసు చేశానని చెప్పానని తెలిపారు. అదాన్ డిస్టిలరీకి రూ. 60 కోట్లు, డీకార్ట్ కంపెనీకి రూ. 40 కోట్లు ఆరబిందో కంపెనీ నుండి 12 శాతం వడ్డీతో రుణం ఇప్పించానని... నిధుల వినియోగం గురించి తనకు తెలియదని చెప్పానని అన్నారు. ఆ ఫండ్స్ ఎలా వాడుకున్నారు, ఎలా రీఫండ్ చేశారనే విషయం రాజ్ కసిరెడ్డి మాత్రమే చెప్పగలరని తెలిపానని వెల్లడించారు. మద్యం అమ్మకాల విషయంలో తాను ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని చెప్పానని తెలిపారు. రాజ్ కసిరెడ్డి వసూలు చేసిన డబ్బులు ఎవరికి వెళ్లాయో తనకు తెలియదని చెప్పానని అన్నారు. అన్ని ప్రశ్నలకు రాజ్ కసిరెడ్డే సరైన సమాధానాలు చెబుతారని చెప్పానని తెలిపారు. రాజ్ కసిరెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నిస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయని, విచారణకు మళ్లీ ఎప్పుడు పిలిచినా వస్తానని చెప్పానని తెలిపారు. లిక్కర్ స్కామ్ లో బిగ్ బాస్ ఎవరనేది రాజ్ కసిరెడ్డినే అడగాలని విజయసాయి చెప్పారు. 2017-18లో పార్టీలోకి రాజ్ కసిరెడ్డి వచ్చారని... ఆయన చాలా తెలివైన క్రిమినల్ అని అన్నారు. ఆయన అలాంటి వాడు కాదనే తాను అయన్ను ఎంకరేజ్ చేశానని తెలిపారు. ఆయనకు ఎన్ఆర్ఐ విభాగం, ఆ తర్వాత ప్రశాంత్ కిశోర్ బాధ్యతలను అప్పగించానని... కానీ ఆయన పార్టీని, ప్రజలను మోసం చేశారని అన్నారు. ఈ విషయం అందరికీ తెలిసిందేనని చెప్పారు. జగన్ పక్కనున్న కోటరీ తనపై లేనిపోనివి చెప్పి ఆయన మనసు మార్చిందని విజయసాయి మండిపడ్డారు. కోటరీ వేధింపులు భరించలేకపోయానని... వారి వల్ల ఎన్నో ఇబ్బందులు పడ్డానని చెప్పారు. వైసీపీలో తన నెంబర్ టూ స్థానం 2 వేల స్థానానికి పడిపోయిందని అన్నారు. వ్యవసాయం చేసుకుంటున్న వ్యక్తికి రాజకీయాలు ఎందుకని కొందరు వ్యాఖ్యానిస్తున్నారని... తాను ఎంపీ పదవి కావాలని ఎప్పుడూ అడగలేదని చెప్పారు. తాను అడగకుండానే తనకు రాజ్యసభ పదవి వచ్చిందని తెలిపారు. మళ్లీ రాజకీయాల్లోకి రావాలనుకుంటే తనకు ఇతరుల అనుమతి అవసరం లేదని... ప్రజలు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు రాజకీయాల్లోకి వస్తానని అన్నారు. వారి సొంత న్యూస్ ఛానల్లో తనపై వ్యంగ్యంగా కథనాలు రాస్తున్నారని విమర్శించారు.

# చెత్త నుంచి సంపద సృష్టించడం...

భాగంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుకుంటున్నాం. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగింది. ఎందుకంటే చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుంది. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతున్నాను. ఎక్కడికక్కడ ఇ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి. వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి సభ్యులను గుర్తించి.. వారి సేవలను వినియోగించుకోండి. 'రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్" అనేది ఈ - వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలి. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నాను" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# ఐపీఎల్‌లో ఫిక్సింగ్...అనుమానాలు..

హైదరాబాద్ : ఐపిఎల్ 2025లో మ్యాచ్ ఫిక్సింగ్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయా? తెర వెనక ఐపీఎల్ జట్లను నయానా భయానా లొంగదీసుకోవటానికి హైదరాబాద్ కేంద్రంగా లాబీయింగ్ నడుస్తోందా? హైదరాబాద్?లోనే ఓ బడా వ్యాపారవేత్త ఈ ఐపీఎల్ మ్యాచ్ ఫిక్సింగ్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశాడా? అంటే అవుననే సమాధానం వస్తుంది. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్ని ఐపీఎల్ జట్ల ఆటగాళ్లకు బీసీసీఐ వార్నింగ్ ఇచ్చింది. ఐపీఎల్ సీజన్ వచ్చిందంటే చాలు.. ఏదో ఒక వివాదం లేకుండా సీజన్ పూర్తి కాదు. తాజాగా జరుగుతున్న సీజన్ అందుకు మినహాయింపు కాదు. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో ఐపీఎల్ సీజన్‌లో వెలుగు చూస్తున్న వివాదాలు కొంత తగ్గాయన్న మాట వినిపిస్తోంది. అందుకు చెక్ పడేలా.. తాజాగా బీసీసీఐ నేరుగా రంగంలోకి దిగటం.. స్పష్టమైన హెచ్చరికను జారీ చేయటం సంచలనంగా మారింది.ఐపీఎల్ ఎడిషన్ 18 రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే దాదాపు అన్ని జట్లు సగం మ్యాచులు ఆడేశాయి. మరో ఆఫ్ సీజన్ మిగిలి ఉంది. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఫస్ట్ హాఫ్ సక్సెస్?ఫుల్?గా కంప్లీట్ అయ్యింది. ఓ వైపు పరుగుల వరద పారుతుండగా.. కొన్ని మ్యాచుల్లో బౌలర్ల అద్భుత ప్రదర్శనతో ఓడిపోయే మ్యాచ్?లను కూడా టర్న్ చేశారు. ఇలా ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగుతోన్న ఐపీఎల్?లో మ్యాచ్ ఫిక్సింగ్ వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఐపీఎల్?లో మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యాపారి చట్టవ్యతిరేక పనులు చేసేలా వ్యక్తుల్ని ఒత్తిడికి గురి చేస్తున్నట్లుగా బీసీసీఐ వెల్లడించింది. ఈ సందర్భంగా ఐపీఎల్‌తో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది. ఆ వ్యాపారి విషయంలో జాగ్రత్తగా ఉండండి. క్రికెటర్లు.. కోచ్‌లు.. సహాయ సిబ్బంది.. వ్యాఖ్యాతలు.. ఐపీఎల్‌తో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేసింది. అలాగే అతనికి దూరంగా ఉండాలని ఐపీఎల్ జట్లకు.. బీసీసీఐ హెచ్చరించడం సంచలనంగా మారింది.అయితే గతంలో క్రికెట్ బెట్టింగ్స్, మ్యాచ్ ఫిక్సింగ్?లు చేసిన అనుభవం ఆ వ్యాపారవేత్తకు ఉందని.. అతడికి పంటర్లు, బుకీలతో దగ్గరి సంబంధాలు ఉన్నాయని బీసీసీఐ పేర్కొంది. అతడు మళ్లీ యాక్టివ్ అయ్యాడని, మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు జట్టు యజమానులుఆటగాళ్లను కలిసేందుకు ట్రై చేస్తున్నాడని.. అతడితో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. డబ్బే కాకుండా విలువైన వస్తువులు, గిఫ్ట్?లు ఎరగా వేస్తాడనీ, కుటుంబ సభ్యులకు కూడా విలువైన గిఫ్టులు పంపి రొంపిలోకి లాగుతాడని హెచ్చరించింది. అతడితో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఇప్పటికే అతడు ఎవరినైనా సంప్రదిస్తే తమకు సమాచారం అందించాలని సూచించింది. బుకీల వలలో చిక్కుకుని భవిష్యత్ పాడు చేసుకోవద్దని హెచ్చరించింది.ఎవరీ హైదరాబాదీ వ్యాపారి? అన్న చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది. గతంలో ఎప్పుడూ ఈ విధంగా ఒక బిగ్ షాట్ ను ఉద్దేశించి ఈ తరహా వార్నింగ్ లు ఇచ్చింది లేదని చెబుతున్నారు. ఐపీఎల్ వ్యక్తులతో స్నేహం చేయటానికి.. సంబంధాలు పెంచుకోవటానికి సదరు వ్యాపారి ప్రయత్నిస్తున్నట్లుగా బీసీసీఐ పేర్కొంది. ఖరీదైన బహుమతులతో బుట్టలో వేసుకోవటం అనే వ్యూహాన్ని అమలు చేస్తున్న సదరు వ్యాపారి.. ఇప్పటికే పలువురికి ఖరీదైన బహుమతుల్ని ఇచ్చి కొందరితో పరిచయాలు పెంచుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

# పెరగనున్న మద్యం ధరలు

హైదరాబాద్ : మందు బాబులకు తిప్పలు తప్పడం లేదు. ఇది వారికి షాకింగ్ న్యూస్ అనే చెప్పవచ్చు. త్వరలోనే మళ్లీ మద్యం ధరలు పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం పెంచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.ఒక చీప్ లిక్కర్ తప్ప.. రూ.500 కంటే ఎక్కువ ఉన్న మందు బాటిళ్లపై కనీసం 10 శాతం పెంచనున్నట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి ప్రతి లిక్కర్ బాటిల్‌పై కనీసం రూ. 50 పెరిగే అవకాశం ఉంది. ఎక్సైజ్ అధికారులతో, ఇతరు ముఖ్య అధికారులతో సమీక్షించిన అనంతరం ధరల పెంపుపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. త్వరలోనే.. మద్యం ధరలను పెంచి ఆ వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలుస్తోంది. మద్యం ధరలు పెంచడం ద్వారా ఏడాదికి తక్కువలో తక్కువ అనుకున్నా రూ. 2000 కోట్లు అదనపు ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నట్టు తెలుస్తోంది.రెండు నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను పెంచిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను దాదాపు 15 శాతం వరకు పెంచింది. దీనివల్ల ఒక్కో బీరుపై సగటున రూ. 20 నుంచి రూ. 30 వరకు ధర పెరిగిన విషయం తెలిసిందే. ఈ ధరలకే మందు బాబులు తలలు బాదుకుంటున్నారు. తాజాగా లిక్కర్ బాటిళ్లపై కూడా మద్యం ధరలు సైతం పెరుగుతాయని వార్తలు వస్తుండటంతో మందుబాదులకు తిప్పడం తప్పడం లేదు.



# మన ప్రాచీన విజ్ఞాన సంపదకు...



బలోపేతం చేయడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిబద్ధత వల్లే భారత ఆధ్యాత్మిక, సాంస్కృతిక సారాంశానికి ప్రపంచ వేదికపై తగిన గౌరవం లభిస్తోందని పవన్ కళ్యాణ్ కొనియాడారు. వారి నాయకత్వంలో భారతదేశపు గొప్పతనం అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు.భారతీయ కీర్తి ప్రతిష్టలను, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, భావి తరాలకు అందించేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# ఇది ప్రతి భారతీయుడు...



వ్యక్తం చేశారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. "ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, నాట్యశాస్త్రాన్ని చేర్చడం మన గొప్ప సంస్కృతి, జ్ఞానానికి దక్కిన గుర్తింపు. భగవద్గీత, నాట్యశాస్త్రం శతాబ్దాలుగా నాగరికతను, చైతన్యాన్ని పెంపొందించాయి. వారి అంతర్దృష్టులు ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి" అని ప్రధాని మోదీ తన 'ఎక్స్' పోస్టులో రాసుకొచ్చారు.

# వైసీపీ నేతలు ఇంటి దగ్గర పడుకుని...



ఇలాంటి మరణాలు సహజమేనని అన్నారు. గోశాలలో ఏం జరుగుతోందో చూపిస్తాం రమ్మంటే రాకుండా వైసీపీ నేతలు ఇంటి దగ్గర పడుకుని డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. మడకశిరలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. క్విడ్ ప్రోకోలో భాగంగా దాల్మియా సిమెంట్స్ నుంచి జగన్ కు హవాలా మార్గంలో రూ. 720 కోట్లు వచ్చాయని... అందుకే దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఈడీ అటాచ్ చేసిందని సత్యకుమార్ అన్నారు. మదనపల్లిలో రికార్డుల దహనం కేసులో కూడా అన్ని విషయాలు బయటకు వస్తాయని చెప్పారు. తిరుమల కల్తీ నెయ్యి, వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ లో ఎవరెవరు ఉన్నారో అందరి పేర్లు బయటకు వస్తాయని అన్నారు. కోడికత్తి, బాబాయ్ గుండెపోటు విషయాల్లో వైసీపీ ఎలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేసిందో అందరికీ తెలుసని చెప్పారు.

# కూటమి ప్రభుత్వంపై...

చెప్పారు. అవార్డు ఇచ్చినా, లేకున్నా ఆయన భారతీయుల హృదయాల్లో రత్నమేనని కొనియాడారు. టీడీపీ నేత కోడెల శివప్రసాదరావుతో తనకు సన్నిహిత సంబంధం ఉందని చెప్పారు. టీడీపీ హయాంలో మాజీ స్పీకర్ కోడెలపై వైసీపీ నాయకుల చిల్లర మాటలను తాను వ్యతిరేకించానని గుర్తుచేశారు. ఇలా తాను వ్యతిరేకించటంతో జగన్ తనను దూరం పెట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వంపై కొన్ని పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీజేపీపై బురద చల్లడం...

అన్నారు. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ అప్పులు తీర్చేస్తామని చెప్పి కంపెనీ సహా ఆస్తులను సైతం యంగ్ ఇండియా తీసుకుందన్నారు. 2012లో సుబ్రహ్మణ్యస్వామి కాంగ్రెస్ పార్టీ అప్పు ఇవ్వడం, వాటాదారులు 1050 మందికి చెప్పకుండా ఎలా చేస్తారనే అంశంపై కోర్టుకు వెళ్లారని పురందేశ్వరి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇది బీజేపీ ప్రమేయం లేని అంశమని.. సుబ్రహ్మణ్య స్వామి కేసు వేసే నాటికి బీజేపీ అధికారంలో లేదని అన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఈ కేసు తీసుకుని అన్ని వివరాలతో సహా ఛార్జిషీటు వేసిందని పురందేశ్వరి పేర్కొన్నారు. వక్ఫ్ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై వస్తున్న వాదనలపై పురందేశ్వరి క్లారిటీ ఇచ్చారు. ఈ చట్టంలో ధర్మాసనం జోక్యం చేసుకోవడం లేదని అంటూనే గుర్తించబడిన వక్ఫ్ ఆస్తులలో మార్పులు చేయవద్దని సుప్రీంకోర్టు పేర్కొందన్నారు. కొత్త బోర్డు ఏర్పాటు చేసేప్పుడు కొత్త చట్టం ప్రకారం జరగాలని.. ఇప్పుడున్న వక్ఫ్ బోర్డు విషయంలో తలదూర్చడ లేదని న్యాయస్థానం పేర్కొందన్నారు. వక్ఫ్ ధార్మిక వ్యవస్థ వక్ఫ్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంబందం లేదని పురందేశ్వరి స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు విషయంలో సవరణలు చేస్తే విపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. దేశ సర్వోన్నత న్యాయస్థానం చెప్పిన విషయాలు, కేంద్ర ప్రభుత్వం చెబుతున్నదీ ఒక్కటేనని అన్నారు. వక్ఫ్ విషయంలో బీజేపీ పీపీటీని ఈ సందర్భంగా పురందేశ్వరి ప్రదర్శించారు.

## మృతుని కుటుంబానికి......
# ఆర్థికసాయం



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 18: శ్రీకాళహస్తి దర్గామిట్టనందు తెలుగుదేశం పార్టీనాయకుడు యశ్వంత్ కుమార్ తండ్రి పాలపర్తి వెంకటేశ్వర్లు స్వర్గస్తులయ్యారు. శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబసభ్యులను స్థానిక శాసనస భ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పరామ ర్శించి వారి కుటుంబానికి ఇరవైవేల రూపా యలు ఆర్థిక సాయం అందజేశారు.

## జీవన నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్ పై .....
# అవగాహన కార్యక్రమం



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 18: శ్రీకాళహస్తి ఎర్రగుడిపాడు లో నేతాజీ బాలల విద్యార్థి సంఘం విద్యార్థులకు యువతకు జీవన నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్ విశ్లేషణాత్మక నైపుణ్యాలు సృజనాత్మకత లక్ష్యాలు సంఘర్షణ పరిష్కార నైపుణ్యాలు లక్ష్యం ఏర్పాటు సమస్యలు ఏర్పడినప్పుడు పరిష్కరించుకునే విధానాలుపై విద్యార్థులకు గ్రామీణ యువతకు ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నారాయణ శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకుని భవిష్యత్తుపై తమ లక్ష్యాలను వ్యక్తపరిచారు బోర్డుపై చిత్రాల ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాల సంఘాలు విద్యార్థులు, గ్రామీణ యువత ప్రగతి సంస్థ శ్రీకాళహస్తి సమన్వయకర్త చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## జగన్ మత విద్వేషాలు .....
# రెచ్చగొట్టొద్దు యం.సుబ్బయ్య



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 18: శ్రీకాళహస్తి మాజీ సీఎం జగన్ కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలని టీడీపీ తిరుపతి పార్ల మెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం. సుబ్బ య్య అన్నారు. వైసీపీని ప్రజలు ఛీ కొట్టడం తో జగన్ తన ఉనికిని చాటుకోవడానికి కుల రాజకీయాలకు తెరదీశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి క్రిస్టియన్ల ను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారు. తిరుమలలో గోవులు చనిపోయా యంటూ మరో కుట్రకు తెర లేపారు. వక్స్ బిల్లుపై పార్లమెంట్‌లో ద్వంద్వ వైఖరి అవలంబించి తిరిగి ముస్లింలను రెచ్చగొడుతోంది. ప్రశాం తంగా ఉన్న రాష్ట్రంలో వైసీపీ నాయకులు కుట్రలు చేయడం చూస్తే ఊరుకునేది లేదు అని సుబ్బయ్య హేచ్చరించారు.

## నామకరణ మహొత్సవంలో....
# పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి



వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 18: వెదురు కుప్పం మండలం ఆళ్లమడుగు గ్రామంలో మాజీ సింగల్ విండో చైర్మన్ లోకనాథ్ రెడ్డి మనవడు నామకరణం సందర్భంగా హాజరై నాయకులతో ఆప్యాయంగా మాట్లాడుతున్న మాజీ ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి, ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీరామ ఆలయ విగ్రహ ప్రతిష్ట

గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 18: పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం చౌడిరెడ్డిపల్లి పంచాయతీలోని బత్తనపల్లెలో జరిగిన శ్రీరామ ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి పలమనేర్ శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో ఆయన పాల్గొని స్వామి వార్లను వేడుకున్నారు. గ్రామస్తుల ఆధ్వ ర్యంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో గంగవరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే తో పాటు నాయకులకు గ్రామస్తులు ఘన స్వాగతం తెలియజేసి పూజల అనంతరం తీర్థ ప్రసా దాలను అందించి ఆలయ మర్యాదలతో సత్కరించారు.



## ఉపాధి హామీ గుంటలో ....
# ప్రమాద వశాత్తు పడి ఇంటర్ విద్యార్థిని మృతి.

వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, : తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం లోని వరదయ్యపాలెం మండలంలోని కువ్వాకుల్లి పంచాయతీ లక్ష్మి పురం(కె) గ్రామానికి చెందిన సుబ్ర హ్మణ్యం, కామే శ్వరి కూతురు శ్రీవల్లి (16) గూడూరు పట్ట ణం దొడ్ల రమాదేవి మహిళా కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఒకేషనల్ కోర్సులో (343)మార్కులు సాధించి సెల వులు కావడంతో బర్రెలను కయ్యల్లో తొల డానికి వెళ్లిన శ్రీవల్లి ప్రమాద వాశాత్తు ఉపా ధి హామీ గుంటలో బర్రెను తొలబోయి పడి పోవడంతో ఈత రాకపోవడం చుట్టుపక్కల ఎవరు లేక పోవడంతో నీటిలో మునిగి చని పోయింది.కూలిపనులకు వెళ్లినతల్లిదండ్రు లు కూతురు ఇంటికి ఎంతకీ రాక పోవడం తో గురువారం అంతా వెతికి నిరుత్సాహ పడి పోయారు.శుక్రవారం ఉదయం శ్రీవల్లి ఉపాధి హామీ గుంటలో కనిపించడంతో అందరూ వెళ్లి అమ్మాయిని బయటకు తీసి చూడగా మరణించినట్లు ధ్రువీకరణ కావ డంతో గ్రామంలో విషాద ఛాయలు అలము కున్నాయి.ఆ నిరుపేద కుటుంబాన్ని ప్రభు త్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామ ప్రజలు వేడుకొంటున్నారు.మరణవార్తవిన్న సత్యవేడు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వరదయ్య పాలెం మండలం టీడీపీపార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఆకుటుంబాన్ని పరామర్శించి అనంతరం ఆకుటుంబసభ్యులకుప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు మాజీ మండల అధ్యక్షుడు నరస రాజు, ఎన్.ఆర్.ఐ ఆణిముత్యం నంద కిషోర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి



దశరథన్,బండారి.జయశంకర్ రెడ్డి,బాబు రెడ్డి,సుధాకర్,నాగార్జున,పవన్ కళ్యాణ్, నిరంజన్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,పుట్టయ్య, ఆదిశేసు,మురళి నాయుడు తది తరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం
## ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సంబరాలు

పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 18: అన్నమయ్య జిల్లా పీలేరు ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణఅమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసిన సందర్భం గా పద్మశ్రీ అవార్డు గ్రహీత మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అన్న మయ్య జిల్లా ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యం విజయోత్స వ సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్ర మానికి ముఖ్యతిథిగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దు రామకృష్ణ మాదిగ, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు జయన్న, పీలేరు మార్కెట్ కమిటీచైర్మన్ పురం రామ మూర్తి నాలుగు రోడ్ల కూడలి, నందు విజ యోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ చిత్రపటా నికి పాలాభి షేకంచేసి కేక్కట్ చేసి బాణసం చా కాల్చి సంబరాలు జరుపుకున్నారు, పంచాయతీ సర్కిల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహా జననేత మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాట ఫలితమే నేడు వర్గీకరణ జరిగిందని ఈ వర్గీకరణ అములుతో మాదిగ జాతి అమర వీరులకు



అంకితం అవుతుందని కొనియా డారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాయకులు రమణయ్య, చిలక కృష్ణయ్య, సంగీతం రవీశ్వర,మల్లారపు అంజి,ఎం ఆర్.పి.ఎస్,ఎం ఎస్ పి నాయకులు అమ రాల వెంకటరమణ,దొడ్డి వెంకటా చలపతి, వంగళ్ల శ్రీనివాసులు,రమణ,మహేష్, నాగ రాజా,బాలకృష్ణ,చరణ్,రాము,ముదివేడు శ్రీనివాసులు,రాజేష్,రెడ్డి కుమార్, నరసింహ,గురు,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ప్రక్షాళనలో .....
# అక్రమాలు బయటపడతాయని భూమన భయం

శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 18: కుప్పంనియోజకవర్గం శాంతిపురం మండలం ఎక్స్ మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ఒక ప్రకటనలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తిరుమల పరిరక్షణకు, గోమాత సంరక్షణకు,మత సామరస్య రక్ష ణకు కట్టుబడి వుంది.గోశాల పరిశీలనకు రమ్మని మేము మనుషులను ఆహ్వానించా ము,మనుషులరూపంలో ఉన్న అరాచకవా దులను,సమాజంలో గందరగోళం సృష్టించే వ్యక్తులను కాదు.ఆధ్యాత్మిక కేంద్రం తిరుప తిలో శాంతి భద్రతలు విఘాతం కల్పించ డానికి భూమన కరుణాకర్ రెడ్డి నక్కజిత్తు లు వేషాలు వేస్తున్నాడు. భూమన తీరు చూస్తుంటే ఒక వీధి రౌడీ కంటే హీనంగా ఉంది.భూమన కరుణాకర్ రెడ్డి మాటలు చూస్తుంటే.మాటలు మాత్రం కోటలు దాటు తాయి కానీ అడుగులు మాత్రం గుమ్మం దాటవు అన్న చందాన ఉంది. ప్రజాప్రతిని ధులతో పాటు ఒక భద్రత సిబ్బందికి మాత్ర మే అనుమతి, పార్టీల నేతలకు, కార్యకర్తల కు గోశాలలోకి అనుమతి నిరాకరణ అని పోలీసులు చెప్పిన కూడా ఎందుకు అంత మందితో ముఠాలుగా భూమన బయలు దేరాడు? భూమన సమాధానం చెప్పాలి శ్రీవారిని నల్ల రాయితో పోల్చిన భూమనకి అసలు గోశాల గురించి కానీ, గోవిందుడి గురించి కానీ మాట్లాడే అర్హత ఉందా?ఇటు వంటి వ్యక్తులు ఆధ్యాత్మిక విషయాలపై మాట్లాడటం సిగ్గుచేటు. ఒక నాస్తికుడుని, హిందూ వ్యతిరేక భావాలు ప్రచారం చేసేవా డిని, బూతు సుప్రభాతం రచించిన నీచుడి ని టీటీడీ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు శ్వేతా డైరెక్టర్ గా నియమించిన మరో నీచు డు జగన్ రెడ్డి, టీటీడీ చైర్మన్గా పంది కొక్కు మాదిరి దోచుకుతిన్న భూమన, కూటమి ప్రభుత్వం చేపట్టిన టీటీడీ ప్రక్షాళనలో తన అక్రమాలు బయటపడతాయనే భయంతో బతుకుతు న్నాడు.ఈ భయంతోనే,ముందు గానే రోడ్డెక్కి,కూటమి ప్రభుత్వంపై నీచమైన ఆరోపణలు చేస్తూ, వైసీపీ నాయకులతో కలిసి కుట్రలు పన్నుతున్నాడు.చనిపోయి న ఆవులు,దూడలను నిర్దాక్షణంగా చెత్త బుట్టల్లో పారేసిన మీకు నేడు గోవుల మీద ప్రేమ కారిపోతోందా భూమమ్మ గోవులకు నాసిరకం దాణా,కాలంచెల్లిన మందులు ఇచ్చి నోరులేని మూగజీవాల ప్రాణాలను తీసుకున్నారు.మనుషులు చేసే పనా అది? అధికారంలో ఉన్నా,ప్రతిపక్షంలో ఉన్నా వైసీపీ ఏకైక ఎజెండా తిరుమల పవిత్రతను నాశనం చేయడం,హిందువుల మనోభావా లు దెబ్బతీసి సైకో ఆనందం పొందటం.టీటీ డీలో గోవుల మరణాలపై వైసీపీ తప్పుడు వార్తలను ప్రచారం చేసింది. అది పూర్తిగా అవాస్తవం అని ఈవో ఆధారాలతో సహా బయటపెట్టడం జరిగింది. ఎక్కడ వైసీపీ ఫ్లేక్ బతుకులు ప్రజలకు అర్థం అయిపో తుందో అని భూమన కొత్త డ్రామాకి తెర తీసాడు. నిన్న సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ గోశాల పరిశీలించారు.భూమన కి లాగా అరాచక శక్తులతోహడావుడి చేయ లేదు.పోలీసులు మరి నారాయణ గారిని ఆపలేదే?కూటమి ప్రభుత్వం ఈ కుట్రలకు భయపడదు.తిరుమలలో శాంతి,భద్రత,



ఆధ్యాత్మిక వాతావరణాన్ని కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుం ది.గోశాలల సంరక్షణకు,హిందూసంప్రదా యాల పరిరక్షణకు, టీటీడీ పవిత్ర తను నిలబెట్టడానికి ప్రభుత్వంనిరంతరం కృషి చేస్తుంది.భక్తులవిశ్వాసాన్ని గౌరవిస్తూ,తిరు మలను ఒక ఆదర్శ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలబెట్టడమే మా లక్ష్యం ఇప్పటికి మేము అదే మాట మీద ఉన్నాము.శాంతిభద్రత లకు భంగం కలగకుండా,పోలీసుల సూచన మేరకు నడుచుకుంటూ భూమన గోశాల పరిశీలనకు రావచ్చు.ఇకనైనా భూమన ఈ నక్కజిత్తుల డ్రామాలు కట్టబెడితే అతని రాజకీయ జీవితం బాగుంటుంది. అని ఎక్స్ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు తెలియజేశారు.

## టిడిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సిఆర్ రాజన్ వివాహవార్షికోత్సవ వేడుకల్లో
# పాల్గొన్న శ్రీధర్ యాదవ్

ఎస్ ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 18: రాష్ట్ర వన్నెకుల క్షత్రియ వెల్ఫేర్,ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్, వివాహ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం తిరుపతి నివాసంలో జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించి వివాహ వార్షికోత్సవ వేడుకలను సంబరంల జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ టిడిపి నాయకులు అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ప్రారంభించిన .....
# ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మణిరత్నం

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 18: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాను సారం కుప్పం నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ప్రారంభిం చడం జరిగింది. శుక్రవారం రోజు కుప్పం మండలం, కంగుంది పంచాయితీ మరియు అనుబంధ కమిటీలు, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు మరియు యూనిట్ కి సంబంధిం చిన ఎన్నికలప్రక్రియ అబ్జర్వర్ల పర్యవేక్షణ లో, అందరి ఏకాభిప్రాయంతో పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ ఆర్టీసీ ఉపఅధ్యక్షులు పి ఎస్ మునిరత్నం, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మండలానికి సంబంధించిన క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## పలమనేర్ పట్టణంలో ...
# ఎన్పీఎస్ నేషనల్ పబ్లిక్ స్కూల్ ప్రారంభం



గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 18: పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలంలోని కీలపట్లరోడ్డులో నూతనంగా నిర్మించిన ఎన్ పి ఎస్ నేషనల్ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విశిష్ట



అతిథులుగా హాజరైన పలమనేరు శాసనస భ్యులు ఎన్.అమరనాథ రెడ్డి ఈ సందర్భం గా నిర్వహించిన పూజల్లో ఆయన పాల్గొ న్నారు. అనంతరం రిబ్బన్ కత్తరించి పాఠ శాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ పలమనేర్ లో నూతనంగా ప్రారం భమైన ఎన్ పి ఎస్ పబ్లిక్ స్కూల్. ఎంతో సంతోషంగా ఉందని పలమనేరులో చదివే విద్యార్థినిలకు ఇది మంచి అవకాశం అని తెలిపారు ఈ కార్యక్రమంలో పలమనేరు, గంగవరం టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## హెూటల్ ప్రారంభోత్సవానికి....
# విచ్చేసిన అమర్నాథ్ రెడ్డి



గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 18: పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలంలోని బైపాస్ రోడ్డులో నూతనంగా నిర్మంచిన సరస్వతి కేఫ్ హెూటల్ ను ప్రారం భించిన పలమనేరు శాసన సభ్యులు ఎన్. అమరనాథ రెడ్డి ఈ కార్యక్రమంలో పలువు రు పట్టణ మరియు గంగవరం



మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు. హెూటల్ యజమాని రూపేష్ మాట్లాడుతూ ఎంతో కాలంగా పలమనేర్ పట్టణంలో శాఖాహార భోజనం అందిస్తున్నామని ఇప్పుడు గంగ వరం మండలంలో బైపాస్ వద్ద నూతనం గా మరొక హెూటల్ ప్రారంభించామని మంచి రుచికరమైన శాఖాహార భోజనం అందించడమే మా లక్ష్యం అని తెలిపారు.

## వర్మ నర్సింగ్ కళాశాల చైర్మన్ పై .......
# కఠిన చర్యలు తీసుకోవాలి

**ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ డిమాండ్**



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 18: అన్నమయ్య జిల్లా పీలేరు తిరుపతి లోని లిలమహల్ ఎర్రమిట్టలో ఉన్న వర్మ నర్సింగ్ కాలేజీలో జరిగిన దారుణ సంఘటనపై ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత్ తేజ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేజీ ఛైర్మన్, అర్ధరాత్రి వేళలో విద్యార్థినుల హాస్టల్‌లోకి అనధికారికంగా ప్రవేశించి, నర్సింగ్ మూడవ సంవత్సరం చదువు తున్న ఒక విద్యార్థినిపై అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా, ఆమె శరీరంపై అనుచితంగా స్పర్శించేందుకు ప్రయత్నిం చిన ఘటన అత్యంత బాధాకరమని అన్నారు.విద్యార్థిని గట్టిగా అరవడంతో తోటి విద్యార్థులు ఆఫీస్ గది వద్దకు చేరు కోవడంతో ఆమెను బయటకు పంపించిన ఛైర్మన్ వైఖరి పై కఠిన చర్యలు తీసుకుని , రిమాండ్‌కు పంపాలి అని డిమాండ్ చేశా రు. విద్యార్థినుల భద్రతను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు. విద్యార్థినుల భద్రతకు భంగం కలిగించే ఇటువంటి కామాందుల చర్యలను సహిం చేది లేదు. విద్యాసంస్థలు విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని అందించా ల్సిన బాధ్యతను నిర్వర్తించడంలో విఫల మైతే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కి విన్నవించు కున్నా రు.లేనిపక్షంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి విద్యార్థిని లకు న్యాయం జరిగే విధంగా పోరాడుతామని అన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్న...
# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 18: కార్వేటి నగరం మండల కేంద్రంలో శనివారం ఉదయం 9 గంటలకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాల్గొంటారు కావున ఎన్డీఏ కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ప్రభుత్వ వ్యక్తిగత కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు.

## గోశాలలో ఏం జరుగుతోంది...?

తిరుమల : తిరుమల గోశాలలో భారీ సంఖ్యలో ఆవులు చనిపోయాయని వైసీపీ ఆరోపణలు చేస్తుంటే అలాంటివి జరగలేదని టీటీడీతోపాటు , కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు. తిరుమలలో ఉన్న శ్రీవెంకటేశ్వర గోసంరక్షణ శాలను 1956లో ఏర్పాటు చేశారు. గోవులను రక్షించేందుకు, తిరుమలలో వినియోగించే పాలు ఇతర ఉత్పత్తుల కోసం ఇక్కడ ఈ గోశాలను ఏర్పాటు చేశారు. దీని నిర్వహణ కోసం 2004లో శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టును ఏర్పాటు చేశారు. దీన్ని మొదట డైరీ ఫామ్‌గా స్టార్ట్ చేశారు. తిరుపతికి సమీపంలో 400 ఎకరాల్లో ఉందీ గోశాల. ఈ గోవులకు సంబంధించిన పూర్తి బాధ్యతలు టీటీడీ చూసుకుంటుంది. ఇప్పుడు 200లకుపైగా ఆవులు ఉన్నాయనే మరో మూడు వందలు రాబోతున్నట్టు టీటీడీ అధికారులు చెబుతున్నారు. వాటి సంరక్షణకు మాత్రం పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు టీటీడీ చెబుతోంది. ఇక్కడి ఆవుల పరిరక్షణకు ప్రత్యేకంగా లేటెస్ట్ ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బందిని నియమించారు. ఈ గోశాలలో రోజుకు నాలుగు వేల లీటర్ల వరకు పాలు ఉత్పత్తి అవుతున్నట్టు తెలుస్తోంది. టీటీడీకి చాలా మంది భక్తులు భారీగా విరాళాలు ఇస్తుంటారు. కొందరు నగదు రూపంలో మరికొందరు ఆభరణాల రూపంలో ఇంకొందరు భూముల రూపంలో విరాళాలు ఇస్తుంటారు. మరికొందరు భక్తులు గోవులను కూడా స్వామికి సమర్పిస్తుంటారు. టీటీడీకి ఆవులను దానం చేయడానికి ఓ ప్రక్రియ ఉంటుంది. హుండీలో డబ్బులు వేసినంత ఈజీగా ఇది ఉండదు. మీరు అవును దానం చేయాలంటే ముందుగా టీటీడీ కాల్ సెంటర్ 0877-22777777 నెంబర్‌కు ఫోన్ చేయాల్సి ఉంటుంది. వారికి పూర్తి వివరాలు చెప్పి అపాయింట్మెంట్ తీసుకోవాలి. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ లేదా టీటీడీ అధికారులను సంప్రదించవచ్చు. లేకుంటే శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్ట్ ను కూడా సంప్రదించి ఆవులు దానం చేయవచ్చు. టీటీడీ తీసుకొచ్చిన గోవింద తిరుపతి తిరుమల యాప్ ద్వారా కూడా వివరాలు పొందుపరిచి గోవులను దానం చేయవచ్చు. ఇలా అపాయింట్మెంట్ తీసుకున్న తర్వాత మీరు దానం చేయాలనుకునే ఆవును గోశాలకు తరలించాలి. ఇలా తరలించిన ఆవులకు అక్కడి అధికారులు రకరకాల పరీక్షలు చేస్తారు. బ్రూసెల్లోసిస్ పరీక్షల్లో నెగటివ్ వచ్చే ఆవు ఆరోగ్యంగా ఉంటేనే స్వీకరిస్తారు. అందులోనీ దేశీయ జాతి అవులను మాత్రమే దానంగా స్వీకరిస్తారు. గోవులతోపాటు నగదు విరాళం ఇచ్చే వాళ్లకు గోకులాష్టమిరోజున గోపూజలో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. ప్రత్యేక దర్శనం కూడా ఉంటుంది. తిరుమల స్వామి వారికి రెగ్యులర్‌గా జరిగే పూజల్లో ఈ గోశాల నుంచి ఉత్పత్తి అయ్యే పదార్థాలనే ఎక్కువగా వాడుతుంటారు. తిరుమల గోశాల నుంచి వచ్చే పంచగవ్వ ఉత్పత్తులను నమామి గోవింద పేరుతో విక్రయిస్తున్నారు.

## కర్ణాటక వీ సీ కే పార్టీ ఆధ్వర్యంలో .... గ్రంథాలయ ప్రారంభోత్సవ వేడుకలు



కేజిఎఫ్, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 18: కోలార్ జిల్లా కేజిఎఫ్ నియోజకవర్గం పండర్ లైన్ కాలనీలో వీ సీ కే పార్టీ అధ్యక్షురాలు పుష్ప ప్రియ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీదుగా గ్రంథాలయము ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమమునకు ప్రజా సంఘాలు, అఖిలపక్ష నాయకులు,ఆజరయ్యారు. కర్ణాటక వి సి కె పార్టీ తరఫున ఈ సమా వేశానికి విశిష్ట అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి యం బాలకృష్ణ గని ఆహ్వా నించారు. అంబేద్కర్ గ్రంథాలయం ప్రారం భోత్సవం సందర్భంగా మహిళలకు చీరలు పంచడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దే శించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మాట్లా డుతూ, బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచన విధానాలతో మరి ముఖ్యంగా అంబేద్కర్ పేరు గ్రంథాలయానికి పెట్టడం సంతోషదాయకమైనటువంటి విషయమని ప్రశంసలు కురిపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన విధంగా విద్య ద్వారానే శాస్త్రీయ మైనటువంటి సమాజము సాధ్య మని, ఆయన కలలుగన్న సమాజం కోసం మనం పాటుపడాలని చెప్పారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు గ్రంథాలయానికి వచ్చి అధ్యాయనం చేసి విజ్ఞానవంతులు కావాలని కోరారు. ఈ యొక్క మహంతరమైనటువంటి కార్యక్రమ మునకు నన్ను ఆహ్వానించి భాగస్వామ్యం చేసినందుకు వీ సీ కే పార్టీ కోలర్ జిల్లా అధ్యక్షురాలు పుష్ప ప్రియకి ధన్యవాదాలు తెలియజేశారు.



# లిక్కర్ స్కామ్... అందరూ దూమ్మాలే....



విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ స్కాం నిందితులు సిఐడీని అసుల లెక్క చేయడం లేదు. స్కాంలో కీలక నిందితులుగా చెబుతున్న ఒక్కరంటే ఒక్కరు కూడా ఇప్పటి వరకూ పోలీసుల ఎదుట విచారణకు హాజరు కాలేదు. చాలా మమందిని విచారణకు పిలుస్తూ నోటీసులు జారీ చేస్తున్నారు. కానీ పోలీసుల నోటీసుల్ని అందుకని వాటిని గౌరవించిన వారు ఒక్కరూ లేరు. తమకు ముందుగా నిర్ణయించిన పనులు ఉన్నాయని తాము .. మీరు చెప్పిన తేదీల్లో రాలేమని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. విజయసాయిరెడ్డికి సీఐడీ సాక్షిగా నోటీసులు జారీ చేసింది. ఆయన పద్దెనిమిదో తేదీన హాజరు కావాల్సి ఉంది. అయితే తాను పదిహేడునే వస్తానని సీఐడీ అధికారులకు సమాచారం ఇచ్చారు. హఠాత్తుగా గురువారం ఉదయం అనివార్య కారణాలతో తాను రావడం లేదని సమాచారం ఇచ్చారు. సీఐడీ అధికారులు ఈ సమాచారాన్ని సీరియస్ గా తీసుకుంటారో లేదో కానీ.. ఆయన కోసం శుక్రవారం ఎదురు చూసే అవకాశాలు ఉన్నాయి. లిక్కర్ స్కాంలో మరో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డికి కూడా సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శనివారం విచారణకు రావాలని మిథున్ రెడ్డికి సీఐడీ సిట్ నోటీసులు పంపింది. ఆయనకు రిలీఫ్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరిస్తే సుప్రీంకోర్టుకెళ్లారు. అక్కడ ముందస్తు బెయిల్ లభించింది. విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ మిథున్ రెడ్డి మాత్రం శనివారం తనకు చాలా పనులు ఉన్నాయని.. ఆ పనుల్లో సీఐడీ విచారణ లేదని అంటున్నారు. రాజ్ కసిరెడ్డి కోసం సీఐడీ సిట్ అధికారులు హైదరాబాద్‌లో వెదుకుతు న్నారు. ఆయన ఇళ్లు, కార్యాలయాలతో సహా బంధువుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. అయితే ఆయన దొరకలేదు. ఆయనకు నాలుగోసారి నోటీసులు జారీచేశారు. హైకోర్టులో అరెస్టు నుంచి రక్షణ లభించనప్పటి నుండి రాజ్ కసిరెడ్డి పరారీలో ఉన్నారు. రాజ్ కసిరెడ్డికి ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఆయన దేశం దాటిపోయే అవకాశాలు దాదాపుగా ఉండవు. అంతకు ముందే ఆయన విదేశాలకు వెళ్తే ఏమీ చేయలేరు..కానీ ఆయన ఎక్కడున్నారో కూడా ఎవరికీ తెలియదు. లిక్కర్ స్కాం చాలా సీరియస్ ఇష్యూ అని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే దర్యాప్తు సంస్థల్లో మాత్రం అంత దూకుడు కనిపించడం లేదు. నోటీసులు జారీ చేస్తున్నారు కానీ.. ఒక్కరంటే ఒక్కరూ హాజరు కాకపోవడం.. దర్యాప్తు సంస్థలు కూడా అతం సీరియస్ గా తీసుకోకపోవడం చర్చనీయాంశమవుతోంది.

**సీబీఐకి కేసు :** ఆంధ్రప్రదేశ్‌లో మద్యం విధానం పేరుతో జరిగింది ఘోరమైన దోపిడీ అని టీడీపీ మొదటి నుంచి ఆరోపిస్తోంది. మద్యం విధానం మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకుని చీప్ లిక్కర్ ను అత్యంత ఎక్కువ ధరలకు అమ్ముతూ ప్రజల్ని నిలువు దోపిడీ చేశారని అనేక సార్లు మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో ఒక్క పాత బ్రాండ్ అమ్మకానికి లేదు. అన్నీ వైసీపీ నేతల డిస్టిలరీల్లో తయారయ్యే ఊరూపేరూ లేని మద్యాన్ని అమ్మారు. టార్గెట్లు పెట్టి మరీ అమ్మించారు. వాటిలో విష రసాయనాలు ఉన్నాయని నివేదికలు వచ్చినా పట్టించుకోలేదు. నగదు లావాదేవీలు మాత్రమే జరిపారు. మద్యం దుకాణాల్లో వైసీపీ నేతలు మాత్రమే ఉన్నారు. మద్యం తయారీ , రవాణా, అమ్మకాలు మొత్తం వైసీపీ గుప్పిట్లో ఉన్నాయి. మద్యం ఎవరు తయారు చేశారు..ఎవరి గుప్పిట్లో తయారీ ఉంది.. వంటి వివరాలన్నీ బయటకు వచ్చాయి. స్వయంగా ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి కూడా గతంలో బయట పెట్టారు. ఇప్పటికే కేంద్రానికి లెక్క లేనన్ని ఫిర్యాదులు అందాయి. ఆధారాలతో సహా టీడీపీ ఫిర్యాదు చేసింది. రఘురామ స్వయంగా ల్యాబుల్లో మద్యాన్ని టెస్టులు చేయించి రిపోర్టులు కేంద్రానికి సమర్పించారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఫిర్యాదు చేశారు. గతంలో ప్రముఖ మద్యం కంపెనీలు కూడా .. కేంద్రానికి ఫిర్యాదు చేశాయి. గడిచిన ఐదేళ్లలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని కోరినట్లు తెలిపారు. దీంతోపాటు విద్యుత్ సెక్టార్‌లో స్మార్ట్ మీటర్లు, ఖఖంల్లో భారీ కుంభకోణాలు జరిగినట్లు బీజేపీ నేతలు చంద్రబాబుకు సూచించినట్లు చెప్పారు. సాంఘీక సంక్షేమ శాఖలోనూ అవినీతి జరిగిందని, వైసీపీ అవినీతిపై సీబీఐ, ఈడీలకు ఫిర్యాదు చేస్తామని బీజేపీ నేతలు వెల్లడించారు. లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు ఆమె లేఖ రాశారు. ఈ మేరకు.. లిక్కర్ పేరుతో వైసీపీ నేతలు జేబులు నింపుకున్నారని, ఏపీలో నాణ్యమైన లిక్కర్ అందించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. పురందేశ్వరి ప్రధానంగా లిక్కర్ కేసుపైనే దృష్టి పెట్టారు. వైసీపీ ప్రభుత్వం ఓడిపోగానే బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న వాసుదేవరెడ్డి పారిపోయే ప్రయత్నం చేశారు. తనతో పాటు చాలా రికార్డుల్ని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆయన దొరికిపోయారు. ఆయనపై ఇప్పటికే సీఐడీ కేసు నమోదయింది. రైల్వే సర్వీస్‌కు చెందిన ఆయనను వైసీపీ నేతలు ఏపీకి పిలిపించి.. ఆయన కేంద్రంగానే మద్యం దందా చేశారు. వేల కోట్ల ఈ మద్యం స్కాంలో మొత్తం వాసుదేవరెడ్డినే ప్రధాన పాత్రధారి అనే అనుమానాలు . అయితే ఆయన కేవలం సంతకాలకే పరిమితమని.. కొంత కమిషన్ ఇచ్చి మిగతా అంతా నాటి ప్రభుత్వ పెద్దలే తీసుకునేవారని ఆయన సీఐడీ అధికారులకు వాంగ్మూలం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. తన జీవితం కూడా పూర్తిగా జైలుకు పరిమితమవుతుందన్న అంచనాతో ఆయన మొత్తం వివరాలు బయట పెట్టేందుకు సిద్ధమయ్యారని అయన అప్రూవర్ గా మారుతున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఐదేళ్ల పాటు సాగిన దోపిడీ వ్యవహారం అంతా పూసగుచ్చినట్లుగా వివరించి... అసలు నిందితుల్ని జైలుకు పంపి.. తాను బయటపడేందుకు ఏపీబీసీఎల్ మాజీ ఎడీ వాసుదేవరెడ్డి సిద్ధమయ్యారని అంటున్నారు. ఏపీలో దర్యాప్తు సంస్థలు లిక్కర్ కేసుపై దర్యాప్తు చేస్తే.. అది కక్షసాధింపుగా ప్రచారం చేస్తారు. కానీ సీఐడీ విచారణలో వాసుదేవరెడ్డి వద్ద దొరికిన సాక్ష్యాలకు.. తమ వద్ద ఉన్న సాక్ష్యాలతో సీబీఐ విచారణచేయిస్తే.. అసలు కింగ్ పిన్ దొరికిపోతారని టీడీపీ నేతలు భావిస్తున్నారు. తాము కక్షసాధింపులకు పాల్పడ్డారనే అపవాదు రాకుండానేరుగా సీబీఐ విచారణకు సిఫారసు చేసే అవకాశాలు ఉన్నాయి. బీజేపీ నేతలు కూడా ఇదే స్కాంలో విచారణ కోసం పట్టుబడుతూండటంతో.. చంద్రబాబు కూడా సీబీఐకి అప్పగిస్తేనే మంచిదన్న ఆలోచనకు వచ్చినట్లుగా చెబుతున్నారు. అదే సమయంలో.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ తోసంబంధం ఉన్న అరబిందో శరత్ చంద్రారెడ్డి కంపెనీ కూడా ఈ స్కామ్‌లో కీలక పాత్ర పోషించినట్లుగా ఇప్పటికే పత్రాలు బయటకు వచ్చాయి. అనుకున్నట్లుగా జరిగితే జగన్మోహన్ రెడ్డి పై సీబీఐ ఫ్రెష్ కేసులు రెడీ చేయడం ఖాయమేనని అనుకోవచ్చు.

# ఏపీ బీజేపీ కొత్త ఛీఫ్...

అమరావతి : ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పార్టీలో పోటా పోటీ వాతావరణం నెలకొంది. రాష్ట్ర బిజెపి నేతలు ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండడం.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నడుస్తుండడంతో ఏపీ బీజేపీ అధ్యక్ష పదవికి విపరీతమైన పోటీ నెలకొంది. దీంతో హై కమాండ్ అన్ని సమీకరణలను పరిగణలోకి తీసుకొని ఒక నిర్ణయానికి రానుంది. అయితే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన నేతలు ఆశావహులుగా ఉన్నారు. ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈసారి రాయలసీమకు అధ్యక్ష పదవి దక్కే అవకాశం ఉంది. అది కూడా ఎవరూ ఊహించని నేతకు అధ్యక్ష పదవి వరించనున్నట్లు సమాచారం.ఏపీ బీజేపీ చీఫ్ గా పురందేశ్వరిఎంపికై రెండు సంవత్సరాలు పూర్తవుతోంది. ఆమె స్థానంలో కొత్త అధ్యక్షుడు ఎంపిక అనివార్యంగా మారింది. దీంతో రకరకాల పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఎవరి ప్రయత్నాలు వారు ఉన్నారు. అదే సమయంలో ఒక ఏడాది పాటు పురందేశ్వరి పదవి కొనసాగింపు పైన చర్చ జరుగుతోంది. మొన్న మధ్యన అమిత్ షా ఏపీకి వచ్చారు. ఆ సమయంలో పురందేశ్వరి ప్రత్యేక విన్నపం చేసినట్లు తెలుస్తోంది. ఏడాది పాటు తన పదవిని కొనసాగించాలని ఆమె కోరినట్లు అప్పట్లో ప్రచారం నడిచింది. అయితే ఇప్పుడు మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆమెకు కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆమె స్థానంలో కొత్త అధ్యక్షుడు రావడం ఖాయమని తేలింది. అయితే ఎవరిని ఎంపిక చేయాలి అన్నదానిపై బిజెపి హై కమాండ్ వడబోత చేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే ఈసారి బీసీలకు కానీ.. రెడ్డి సామాజిక వర్గానికి కానీ బిజెపి అధ్యక్ష పదవి ఇవ్వాలన్నది హై కమాండ్ ఉద్దేశం. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్రకు చెందిన మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్పేరు ప్రముఖంగా వినిపించింది. మరోవైపు శ్రీకాకుళం జిల్లాకు చెందిన పూడి తిరుపతిరావు సైతం పదవిని ఆశిస్తున్నారు. సుదీర్ఘకాలం ఆయన బిజెపిలో కొనసాగుతూ వచ్చారు. మరోవైపు జివిఎల్ నరసింహం పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన సైతం సుదీర్ఘకాలం బిజెపిలో పని చేశారు. రాజ్యసభ సభ్యుడిగా కూడా ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఎంపీ టికెట్ ఆశించారు. కానీ వివిధ సమీకరణల్లో ఆయనకు ఛాన్స్ దక్కలేదు. ఇప్పుడు అధ్యక్ష పదవి పై సైతం ఆశలు పెట్టుకున్నారు. రెడ్డి సామాజిక వర్గానికి అధ్యక్ష పదవి ఇవ్వడం ద్వారా రెండు రకాల ప్రయోజనాలు ఆశిస్తోంది బిజెపి హై కమాండ్. రాయలసీమలో పార్టీ బలోపేతంతో పాటు రెడ్డి సామాజిక వర్గం అభిమానాన్ని చూరగొనాలని చూస్తోంది. అయితే ఆ స్థాయిలో చూస్తే మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి కనిపిస్తున్నారు. అయితే ఆయన ఇటీవలే బిజెపిలో చేరారు. కొత్తగా చేరిన కిరణ్ కుమార్ విషయంలో అభ్యంతరాలు వస్తున్నాయి. మరోవైపు విష్ణువర్ధన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బిజెపి అనుబంధ సంఘాలతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. కానీ ఆయన టిడిపికి వ్యతిరేకం అన్న ముద్ర ఉంది. ప్రస్తుతం పొత్తు సజావుగా కొనసాగుతున్న వేళ విష్ణువర్ధన్ రెడ్డికి ఇస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని బిజెపి పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. అయితే అనూహ్యంగా

## టెట్ తో కలిసి డీఎస్సీ

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈసారి డీఎస్సీని పక్కా ప్రణాళికతో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అందుకు తగ్గట్టుగానే ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి దరఖాస్తులను రెండు విభాగాలుగా స్వీకరించబోతున్నారని తెలుస్తోంది. డీఎస్సీకి అప్లై చేయాలనుకునే వాళ్లు కచ్చితంగా కొన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలి. లేకుంటే తప్పులో కాలు వేస్తారు. అంతే కాకుండా అన్ని సర్టిఫికెట్లు కూడా స్కాన్ చేసి పెట్టుకోవాలి. దరఖాస్తు టైంలోనే వాటిని అప్‌లోడ్ చేయాలి. సాధారణంగా డీఎస్సీలో విజయం సాధించిన తర్వాత పోస్టింగ్ తీసుకునే టైంలో సర్టిఫికేట్ల వెరిఫికేషన్, పాఠశాల ఎంపికను పూర్తి చేస్తారు. కానీ ఈసారి ముందుగానే పాఠశాల ఎంపికను ఇస్తున్నారు. డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే టైంలోనే మీరు ప్రభుత్వం, పురపాలక, పంచాయతీరాజ్, ఆదర్శపాఠశాలలు, ఏపీఆర్జేసీ, సంక్షేమ శాఖ నిర్వహించే పాఠశాల్లో దేనిలో ఆసక్తి చూపిస్తారో చెప్పాల్సి ఉంటుంది. దీనికి ప్రయార్టీ ఇస్తారు. దీని ఆధారంగా మీరు డీఎస్సీలో ఎంపికైన తర్వాత పోస్టింగ్ ఇస్తారు. తర్వాత మార్చుకోవడానికి వీలు ఉండదు. దీన్ని డీఎస్సీ అప్లికేషన్ పార్ట్ ఏలో పెడుతున్నారు. ఇక పార్ట్ బీలో మీ వివరాలు నమోదు చేసి సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఏడో తరగతి నుంచి బీఈడీ వరకు అన్ని సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాలి. దీంతోపాటు కుల, పీహెచ్, ధ్రువీకరించే సర్టిఫికెట్లను కూడా సిద్ధం చేసుకోవాలి. అందుకే ముందుగానే వీటిని సిద్ధం చేసుకోవడం ఉత్తమం అని అధికారులు చెబుతున్నారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత రెవెన్యూ ఆఫీసులు కిక్కిరిసిపోతాయని అంటున్నారు. ముందుగానే అప్లై చేసుకొని సద్ధంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. మొదటి నుంచి చెబుతున్నట్టుగానే 16,347 ఉద్యోగాలతో నార్మల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఈ మధ్య ప్రకటించిన 2,260 ప్రత్యేక విద్య టీచర్ పోస్టులను తర్వాత భర్తీ చేస్తారు. ఈ రెండింటిని కలపడం లేదని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ప్రిపేర్ అయ్యేందుకు స్పెషల్ బీఈడీ విద్యార్థులకు సమయం ఇచ్చేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వారం రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్న ప్రభుత్వం 45 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయనుంది. టెట్ పెట్టి చాలా కాలం అవుతున్నందున రెండూ కలిపి నిర్వహించాలని డిమాండ్ అభ్యర్థుల నుంచి వస్తోంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం డీఎస్సీ మాత్రమే నిర్వహించాలని చూస్తోంది. ఇప్పటికే ఆలస్యమైనందున రెండింటినీ కలిపే ఆలోచన లేనట్టుగానే చెబుతోంది.

# యాక్టివ్ పాలిటిక్స్ లోకి విజయసాయి



నెల్లూరు : రాజకీయ సన్యాసం తీసుకుంటానని స్వయంగా ప్రకటించి వైసీపీకి రాజీనామా చేసిన ఆపార్టీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజకీయ పునరాగమనంపై ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్న విజయసాయిరెడ్డి ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటున్నారు. అయితే విజయసాయిరెడ్డి ఇన్నాళ్లు పొలిటికల్ కెరియర్ పై ఆడిన దోబూచులాటకు అతి త్వరలోనే ఎండ్ కార్డ్ పడే అవకాశం ఉంది. సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 22వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తారు. వచ్చే మే నెల 9న ఎన్నిక నిర్వహిస్తారు. విజయసాయిరెడ్డి..రాజ్యసభ సస్పెన్స్ ఎపిసోడ్ విషయంలో ఓ స్పష్టత రానుంది. ఎందుకంటే వైసీపీకి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన తర్వాత తాను వ్యవసాయం చేసుకుంటానని సాయిరెడ్డి చెప్పినా బీజేపీ నుంచి ఆయన కచ్చితంగా రాజ్యసభకు వెళ్తారనే టాక్ రాజకీయవర్గాల్లో తెగ జరుగుతోంది. ఇటీవల కొద్ది రోజుల క్రితం మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా ఇదే తరహాలో కామెంట్ చేయడంతో మరింత ఆసక్తికరంగా మారింది. ఈ విషయమై ఇప్పటి వరకు బీజేపీ మాత్రం ఎలాంటి ప్రకటనగానీ..మాటగానీ మాట్లాడలేదు. కానీ కమలం పార్టీలో కూడా ఇవే తరహా గుసగుసలు, చర్చలు తెగ వినిపిస్తున్నాయంట. దీంతో సాయిరెడ్డి రాజ్యసభకు వెళ్లడం ఖాయమనే టాకే చాలా మందిలో వ్యక్తమవుతోందట. వాస్తవానికి వైసీపీకి రాజీనామా చేసిన సమయంలోనే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరతారని ప్రచారం జరిగింది. కానీ, ఆయన అప్పట్లో ఆ ప్రచారాన్ని ఖండించారు. దక్షిణ భారతదేశంలో బలపడాలని చూస్తున్న బీజేపీ.. ఏపీలో వీలైనంత ఎక్కువ మందిని సమీకరించుకోవాలని ప్లాన్ చేస్తోందన్న టాక్ నడుస్తోంది. దీంతో విజయసాయిరెడ్డిని బీజేపీలో చేర్చుకుని ఆయన రాజీనామా చేసిన స్థానం నుంచే మళ్లీ రాజ్యసభకు పంపాలని కమలం పార్టీ ప్లాన్ చేస్తోందన్న టాక్ రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. ఆయనను బీజేపీలో చేర్చుకుని ఏపీలో వైసీపీ అసమ్మతి నేతలను పార్టీలోకి లాగాలని బీజేపీ ప్లాన్ చేస్తోందట. అంతేకాదు..ఈ ప్రాంతంలో పలుకుబడి ఉన్న నేతలను పార్టీలో చేర్చుకుని వచ్చే ఎన్నికల నాటికి ప్రధాన పోటీదారుగా అవతరించాలని కమలం పార్టీ ప్రణాళికలు రచిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే టీడీపీని, జనసేనను విపరీతంగా విమర్శించిన సాయిరెడ్డికి రాజ్యసభ టిక్కెట్ ఇస్తామని బీజేపీ చెబితే దానికి కూటమి అధినేత అయిన చంద్రబాబు ఒప్పుకుంటారా లేదా అన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ ఓకే చెప్తే బీజేపీ తరపున విజయసాయిరెడ్డి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.వైసీపీలో ఉండగా, విజయసాయిరెడ్డిపై అనేక ఆరోపణలు వచ్చాయి. వాటిపై ఓ పక్క సిట్..మరో పక్క సీఐడి విచారణ కొనసాగుతోంది. లిక్కర్ స్కాంలో తనకు సంబంధం లేదని, ఆ స్కాంలో కర్త, కర్మ, క్రియ అంతా వైసీపీ నేత కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ అప్పట్లోనే పెద్ద బాంబు పేల్చారు విజయసాయిరెడ్డి. ఇలా వైసీపీ నేతలను ఇరికించేలా ప్రకటనలు చేయడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉందని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు.గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న కుంభకోణాలపై తాను సహకరిస్తానని కూటమి ప్రభుత్వానికి సంకేతాలివ్వడం..ఇవన్నీ తాను బీజేపీలో చేరేందుకు చేస్తున్న వ్యూహాల్లో భాగమే అన్న చర్చ నడుస్తోంది. అయితే ఈనెల 17న మరోసారి సిట్ ముందు విచారణకు హాజరుకాబోతున్న విజయసాయిరెడ్డి విచారణ తర్వాత ఆరోజు ఏ బాంబు పేల్చుతారో అన్న ఉత్కంఠ కూడా ఉంది. మొత్తానికి విజయసాయిరెడ్డి యూటర్న్ తీసుకొని యాక్టివ్ పాలిటిక్స్ లోకి వస్తారా లేదా అన్నది కొద్దిరోజుల్లోనే తేలిపోనుందనే టాక్ ఏపీ రాజకీయాల్లో నడుస్తోంది.

## తంబళ్లపల్లిలో తమ్ముళ్ల డిష్యూం.. డిష్యూం

తిరుపతి : అన్నమయ్య జిల్లా టీడీపీలో వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. కొంతకాలంగా రెండువర్గాల మధ్య నివురుకప్పిన నిప్పులా ఉన్న వర్గ విభేదాలు ఇప్పుడు రచ్చకెక్కడం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి. జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఎదుటే ఢీ అంటే ఢీ అంటూ రెండువర్గాలకు చెందిన తెలుగు తమ్ముళ్లు ఘర్షణకు దిగారు. తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన టీడీపీ శ్రేణుల సమావేశానికి మంత్రి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఓవైపు మాజీ ఎమ్మెల్యే శంకర్ వర్గీయులు, మరోవైపు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్ర రెడ్డి వర్గీయులు పోటాపోటీగా నినాదాలు చేశారట. అయితే రెండు వర్గాలకు ఎంతగా నచ్చజెప్పినప్పటికీ వారు వినకపోవడంతో మంత్రి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారంట. ఈ వివాదాన్ని టీడీపీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. తంబళ్లపల్లి టీడీపీలో వర్గ విభేదాలు ఎందుకొచ్చాయి? సొంతపార్టీలోనే ఒకరంటే మరొకరికి పడని పరిస్థితి ఎందుకు వచ్చిందనేది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిగ్గా మారింది. ఈ వివాదం ఎందుకు మొదలైంది..? ఎక్కడ మొదలైందనేది ఓసారి చూస్తే ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా, ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో కొనసాగుతున్న అసెంబ్లీ నియోజకవర్గం తంబళ్లపల్లి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో 12 చోట్ల టిడిపి విజయం సాధించగా..పుంగనూరు, తంబళ్లపల్లి ఈ రెండు స్థానాలను మాత్రం కోల్పోయింది.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036